
మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం । 4 । ఆగష్టు । 2023 । పేజీలు : 6

## ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన మహిందర్‌రెడ్డి



**పెన్‌పహాడ్ ఆగస్టు 03 మనం న్యూస్:** మండల తహసిల్దార్‌గా మహిందర్‌రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటివల ప్రభుత్వం చేసిన బదీలిలా ఉత్తర్వుల మేరకు నల్లగొండ జిల్లాలోని కొండమల్లెపల్లిలో విధులు నిర్వహిస్తున్న మహింధర్‌రెడ్డి ఈ మండలానికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన శేషగిరి రావు యాదాద్రి జిల్లా అడ్డగుడూర్ మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నూతన ఎమ్మార్వోకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## పెరిగిన ఎరువుల, విత్తనాల ధరలు

**- ఈసారి దిగుబడి తక్కువ వచ్చే అవకాశం - ఆందోళనలో అన్నదాతలు**



**నల్గొండ, ఆగస్టు 3 (మనం ప్రతినిధి) :** తెల బంగారం( పత్తి )సాగు చేస్తున్న రైతులకు అవస్థలు తప్పడం లేదు. ఈ సంవత్సరం అయినా కాలం మంచిగా అయితే తమ కష్టాలు తీరుతాయని రైతులు భావించారు. నల్గొండ జిల్లాలో 32 మండలాలు ఉండగా సగం మండలంలో ప్రతి అధికంగా పండిస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న మండలాల్లో వరి ఎక్కువగా పండిస్తున్నారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో ఎక్కువగా పత్తిని జిల్లాలో పండిస్తున్నారు. జిల్లాలోని వ ు న ు ంగో డ ం, గ ట్ట ుప ల , చండూరు,మర్రిగూడెం,నాంపల్లి, నల్గొండ, కనగల్ తిప్పర్తి పీఏ పల్లి, చిట్యాల,నార్కట్పల్లి,కట్టంగూర్, డిండి చింతపల్లి, చందంపేట దేవరకొండ మండలాల్లోని వివిధ గ్రామాల్లో అధికంగా పత్తిని పండిస్తున్నారు. ప్రతి అధికంగా పండించే ప్రాంతాల్లోనే పత్తిని కొనుగోలు చేయడానికి పత్తి మిల్లులను వివిధ కంపెనీల వారు ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో 5.86 లక్షల ఎకరాలు పత్తిని సాగు చేస్తున్నారని వ్యవసాయ శాఖ వారు తెలిపారు. గత నెలలో కురిసిన వర్షాల వల్ల వారిని అగ్రగామిగా ఉన్న ప్రతి పంట భారీ వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్నది. గత సంవత్సరం జిల్లాలో అతివృష్టితో లక్షల ఎకరాల్లో పత్తి పంట దెబ్బతిన్నది. గత సంవత్సరం పతికింటాలు 7500 నుండి 8500 వరకు అమ్ముల పోయింది. చాలామంది రైతులు తాము పండించిన పత్తి పంటను అమ్ముకోకుండా ఇళ్లలోనే నిల్వ ఉంచారు. 8,500 రూపాయల కంటే అధికంగా ధర వస్తుందేమో అని చాలామంది ఎదురు చూశారు. కానీ ధర అధికంగా పలకకపోవడంతో ఇంట్లో నిలువ చేసుకున్న పత్తి కాస్త బరువు తగ్గి తూకం చాలా తక్కువగా వచ్చింది. ఈ రకంగా కూడా రైతులు తీవ్రంగా గత సంవత్సరం నష్టపోయారు. ఈ సంవత్సరం రుతుపవనాలు ఆలస్యం కావడంతో ఏరువాక కూడా ఆలస్యమైంది. తొలకరి జల్లులకు పత్తి విత్తనాలు విత్తిన తర్వాత సకాలంలో వానలు పడక కరువు ఛాయలు నెలకొన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ఎండగలు అధికమవడం దీనికి తోడు వేడి అధికమవడంతో పత్తి పంటలు దెబ్బతిన్నాయి. దీంతో చాలా చోట్ల పత్తి విత్తనాలు మొలకత్తలేదు కొన్ని చోట్ల విత్తనం దుక్కుల్లోనే కలిసిపోయింది. తీవ్రమైన సంకట స్థితిలో ఉన్న రైతులకు మేఘాలు తీపి కవులు పంపాయి. మళ్లీ గత నెలలో వర్షాలు పడడంతో అన్నదాతలు మళ్లీ పత్తి విత్తనాలు నాటారు అవి మొలకెత్తుతున్న దశలో భారీ వానలు కురిశాయి. పోయిన నెలలో వారం రోజులపాటు కురిసిన వర్షాలకు పత్తి మొలకలు ఎర్ర బారాయి. చలకల్లో వాన నీరు నిలిచి కొన్నిచోట్ల విత్తనం మొలకెత్తలేదు. మరికొన్ని చోట్ల ఇతను మొలకెత్తలేదు. మరికొన్నిచోట్ల ఫైర్ పెరిగి పూతకు వస్తున్న దశలో వాన దెబ్బతీసింది. మరోవైపు కాండం తెగులు చెలరేగుతున్నాయి. పత్తి పంట దిగుబడి కూడా బాగా తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో పత్తి సాగుచేసిన రైతులు తీవ్ర ఆవేదనతో ఉన్నారు. ఈ వ్యవసాయ సంవత్సరంలో సకాలంలో సీజన్ ప్రారంభం కాకపోవడంతో ఒకటి రెండు ఒకటికి రెండు సార్లు విత్తనాలు రైతన్నలు వేయాల్సి వచ్చింది.

**పెరిగిన విత్తనాలు ఎరువులు ధరలు**

ఇదే అదునుగా భావించిన విత్తన కంపెనీలు పత్తి విత్తన ధరలను విపరీతంగా పెంచేశారు. దీనికి తోడు ఈ సంవత్సరం ఎరువుల ధరలు కూడా రెట్టింపు అయ్యాయి. ఇదే సమయంలో రైతులపై భారం అధికంగా పడి మూలిగేనక్క పై తాటికాయ పడినట్లు అయ్యింది. వానలకు పత్తి పంట దెబ్బతిన్న వ్యవసాయ శాఖ మాత్రం పత్తి పంట వితన దశలోనే ఉందని వాటికి ఎలాంటి తెగులు లేవని నష్టం వాటిల్ల లేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. గత సంవత్సరం జూలైలో ఆరు లక్షల ఎకరాల లో నల్గొండ జిల్లాలో పత్తి ని సాగు చేశారు. ఈ సంవత్సరం 5.80 లక్షల ఎకరాలు మాత్రమే జిల్లాలో పత్తి ని సాగు చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో అటు ఇటు 20 నుండి 50 వేల ఎకరాల వరకు ప్రతి పంట సాగు తగ్గింది. మిగతా పంటల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉన్నది. 32 మండలాల్లో 26% నుండి 50% వరకు పత్తి ని చేశారు. పది మండలాల్లో 60 నుంచి 70 శాతం వరకు పత్తి ని ఈ సంవత్సరం సాగు చేశారు. మర్రిగూడెం చండూరు నాంపల్లి మునుగోడు నార్కట్పల్లి చిట్యాల తిప్పర్తి కనగల్ మండలాల్లో అధికంగా ప్రత్తిని సాగు చేశారు ఈ సంవత్సరము. వాస్తవానికి సెప్టెంబర్ అక్టోబర్ నెలలో పత్తి చేతికి రావాల్సి ఉండగా ఈసారి ఆలస్యంగా నవంబర్లో పత్తి చేతికి రానుంది. అతివృష్టి వల్ల ఈ సంవత్సరం కూడా పంట దిగుబడి బాగా తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికైనా జిల్లాలోని రైతులు తమకు తక్కువ ధరకు విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందించాలని, తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## టెండర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి : కలెక్టర్




**సూర్యాపేట ఆగస్టు 03 మనం ప్రతినిధి:** జిల్లాలోని మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తుల రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతిన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధలను లోబడి ఎస్సీ 10, ఎస్టీ 03, గౌడ 27 దుకాణాలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి ఒపెన్ క్యాటగిరిలో 59 దుకణాలను కేటాయించామన్నారు. నేటి నుండి 18 వరకు ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని, తదుపరి 21న స్థానిక త్రివేణి ఫంక్షన్ హాలులో డ్రా పద్ధతిలో దుకాణాల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. డ్రా పద్ధతిరోజున వచ్చే టెండర్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు, అనసూర్య, దయానందరాణి, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 3 (మనం న్యూస్) :** తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నాడు జాతీయ నులిపురుగుల దినోత్సవం జరుపుకుంటున్న దృష్ట్యా భువనగిరి మండలం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా కలెక్టర్ పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం లాంటి ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు తల్లితండ్రులు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరముల లోపు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని తెలిపారు. నులి పురుగులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కలుషిత ఆహారం తినకూడదని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గురువారం జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 901 అంగన్వాడీ కేంద్రాలు, 737 ప్రభుత్వ పాఠశాలలు, 157 ప్రైవేట్ పాఠశాలలు, 29 జూనియర్ కాలేజీలు, 28 ప్రైవేట్ కాలేజీలు, 3 టెక్నికల్ కాలేజీలు, 2 ఒకేషనల్ కాలేజీలకు సంబంధించి మొత్తం ఒక లక్షా 72 వేల 285 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ ఈరోజు ఎవరైనా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోని పిల్లలు ఉంటే తిరిగి వారికి మాపస్ రౌండ్ లో ఈ నెల 10 వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, స్థానిక కౌన్సిలర్ అరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిపూర్ణాచారి, డాక్టర్ వినోద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# శివపార్వతుల లీలా కళ్యాణ మహోత్సవం

### నాల్గవ రోజు చండీయాగం లో గొంగిడి సునీత దంపతులు
### మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
### ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గానికి సేవలను అందిస్తాను
### ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట,ఆగస్టు 3( మనం న్యూస్ ):**

రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందడంతో పాటు సంక్షేమ పథకాలు కెసిఆర్ తోనే అమలు అవుతాయని మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని తెలిపారు. ఆలేరు పాడిపంటలతో పారిశ్రామికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని చండీయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో చండీయాగంలో భాగంగా నాల్గవ రోజుగురువారం రోజున అష్టశక్తి నక్షత్రమైన ధనిష్టా నక్షత్రాన్ని గురువారాన్ని పురస్కరించుకుని అష్టమాతృకా హోమం, దక్షిణామూర్తి హోమం, పంచాయతన సంపుటిత చండీ యాగం వేయి వస్త్రములు, తాంబూలము, తామరపూలు, తేనె, నెయ్యి, తెల్లావాలతో చేయడం జరిగినది, సాయంత్రం శివపార్వతుల లీలా కళ్యాణ మహోత్సవము జరిగినది. కళ్యాణములో ఎదురుకొలు సన్నాహములో అమ్మవారి పక్షములో అయ్యవారి పక్షములో సంభాషణ ఆద్యంతం ఆకర్షణీయంగా జరిగినది. గొంగిడి వారినిలయంలో కంచిపీఠ సిద్ధాంతి యాగ విశిష్టతను, దేవతా కళ్యాణ మాహత్మ్యమును వివరించడం జరిగినది.

కార్యక్రమ అనంతరం 36 రకములైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.

**. నేడు చివరి రోజు పూర్ణాహుతి..**

ఎమ్మెల్యే నిర్వహిస్తున్న చండీయాగముకు శాసనమండలి సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జాయింట్ కలెక్టర్, డీసీపీ దేవస్థానం ఈవో తో పాటు ముఖ్య కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొంటారని తెలిపారు. చండీయాగం లో భాగంగా 5వ రోజు ఉదయం విశేషముగా షోడశమాతృకా హవనం, దశమహావిద్యా హవనాదులు అన్నీ పూర్తి చేసుకుని మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుంది అని అట్టి పూర్ణాహుతిని దర్శించడం వలన ఈ ఐదు రోజులలో చేసిన అన్ని పూజా హోమ అభిషేక ఫలితములన్ని వస్తాయని సిద్ధాన్తి తెలిపారు.భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలోపాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరని తెలిపారు.......... పూర్ణాహుతి సందర్భంగా మహా అన్నదానాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.



# బీసీ బందు పథకం అమలు చేయాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ ఆగస్టు 03 (మనం న్యూస్) :** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బీసీ బందు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీ లే అని లెక్కలు చెప్పిన ముఖ్యమంత్రి గారు దళిత బంధు గిరిజన బందు తరహాలో బీసీలకు కూడా బీసీ బందు పథకం కింద పది లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరం అంతే కాకుండా బీసీలలో కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం బీసీలను విభజించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉండడం బాధాకరం బీసీలలో అనేకమంది ఆర్థిక శోభకు గురవుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం బీసీలకు ఏమాత్రం న్యాయం చేయడంలో పూర్తిగా విఫలం అయిపోయింది కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలని అది అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించి ప్రతి పేద బీసీ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్లపూడి శీను, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి అజయ్, చిలకల మురళి యాదవ్, చిలకమరి ఇంద్ర చారి, నియోజకవర్గ నాయకులు గంగాధర్,రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

# కుటుంబ పోషణ భారంగా మారింది



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 03 మనం న్యూస్:** జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో స్వీపర్లుగా గత 35 సంవత్సరాలుగా పని చేస్తున్నామని నేటికి తమకు రూ. 1600 నుండి రూ. 4000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆ జీతం తమ కుటుంబ పోషణ భారంగా మారిందని, స్వరాష్ట్రంలోనైనా తమ కష్టాలు తీరుతాయని అనుకుంటే, ఎవరు తమను గుర్తించడంలేదని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరుశురాములు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాటికి 36వ రోజుకు తమ సమస్యల పరిష్కారానికై మండల కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తున్నామని, మేము చేస్తున్న పనిని గుర్తించి ఇకనైన ముఖ్యమంత్రి కేసిఆర్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు మా న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు నెమ్మాది నాగేశ్వర్రావు, ఎస్‌కె రాసూల్, రేగట్టి జానకి, నర్సిరెడ్డి, బొందయ్య, మదార్, వెంకటేశ్వర్లు, రజాక్ పాషా, కోటమ్మ తదితరులు పాల్గోన్నారు.

# సరికొత్త టాస్కలతో ఫ్యామిలి నెం.1




**సూర్యాపేట టౌన్ ఆగస్టు 03 మనం న్యూస్:** ఈ నెల 6 నుండి జీ తెలుగులో సరికొత్త టాస్కలతో, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు నచ్చే విధంగా నూతన ఫ్రోగ్రాంను ప్రారంభిస్తున్నట్లు జీతెలుగు చానెల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి ఈ ప్రోగ్రాంలో సందడి చేయనున్నట్లు పేర్కొన్నారు. హోస్టులుగా యాంకర్ రవి, రోహిణిలు పాల్గోనున్నారని, ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సూపర్ క్వీన్, లేడీస్ యండ్ జంటిల్‌మ్యాన్ వంటి షోలతో అలరించిన జీతెలుగు సరికొంత హంగులతో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గోనే 8 కుటుంబాలు అదిరిపోయే టైమింగ్, కామెడీ పంచులతో ప్రేక్షకులకు ఆనందాన్ని ఇస్తారని, వారం, వారం ఒకదానితో ఒకటి సంబంధంలేకుండా టాస్కలు ఉంటాయని, వినోదంతో పాటు తమ జీవితాల్లోని ఒడిదుడుకలను, ఎదుర్కోన్న పరిస్థితులను, సాధించిన విజయాలను, కష్టనష్టాలను, ప్రేమ కథలను, ఆశ్చర్యకరమైన సంఘటనలను ఈ షో ద్వారా ప్రేక్షకులతో పంచుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల 6న ప్రారంభ రోజున లాంచ్ ఎపిసోడ్‌ను ఆధ్యాంతం 3 గం. పాటు వినోదాన్ని పంచుతున్నట్లు పేర్కొన్నారు. ఉస్తాద్ చిత్ర బృంధం ఈ షోలో పాల్గొంటారని, ఆటలు, పాటలు, పంచులు వంటివి ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటాయని, ఈ కార్యక్రమాన్ని వీక్షకులు ఆదరించాలని కోరారు.

## తల్లిపాల వారోత్సవాలు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 03 మనం న్యూస్:** పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత ఆధ్వర్యంలో రామకృష్ణ పాఠశాల నందు వైద్య సిబ్బందితో కలిసి త ల్లిపాల వారోత్సవాలను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహిలచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎమ్ సునీత, సూపర్‌వైజర్ అన్నపూర్ణ, ఆశా వర్కర్ మరియమ్మ, ఎడబ్ల్యుటి సృజన తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### ఆల్బెండ జోల్ మాత్రల కిట్లు పంపిణీ

### వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు



**మిర్యాలగూడ, ఆగస్టు 03 (మనం న్యూస్) :**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవ పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఇందిరమ్మ కాలనీ లిటిల్ రాకెట్ స్కూల్ లో 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. నులి పురుగులు కారణంగా శరీర ఎదుగుదల పై ప్రభావం పడుతుందన్నారు. నులి పురుగుల నివారణకు నిర్వహించే ఆల్బెండ జోల్ పంపిణీ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమములో ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్, ఏఎన్ఎమ్ మంజులత , ఆశ వర్కర్లు స్వర్ణ ,రామశేషు ,కళమ్మ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
రామావత్ అంజయ్య నాయక్

**చింతపల్లి ఆగస్టు 3( మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల తలపెట్టిన సమ్మెలో గురువారం అంజయ్య నాయక్ పాల్గొని ప్రసంగిస్తూ జిపి కార్మికులు సమ్మె చేపట్టి నేటికీ 29 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం సరిగ్గా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో చెత్త పేరుక పోయిందని, వాటిపై దోమలు ఈగలు వాలి భవిష్యత్తులో అంటురోగాలుగా ప్రభలే ప్రమాదం ఉందన్నారు. మల్టీపర్పస్ విధానంతో ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతుందన్నారు. ముక్కుపుటాలు ధ్వంసం అయ్యే దుర్గంధాన్ని భరిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల వేతనాలు పెంచడం అనేది న్యాయమైన డిమాండ్ అన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని, నెల, నెలకు కనీస వేతనం అందించి గుర్తింపు కార్డులు ఉద్యోగ భద్రత పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుల హక్కులు సాధించుకోవడానికి పోరాటాలే సరైన మార్గం అన్నారు. జిపి కార్మికులు ఐక్యతతో పోరాటాలు చేసి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చకుంటే ప్రగతి భవనం ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు శేఖరాచారి, మాడుగుల సైదులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శంషుద్దీన్, తుప్పరి యాదయ్య కోడిదొడ్డి శ్యామలమ్మ గడ్డం పెంటయ్య లక్ష్మమ్మ యాదమ్మ భాగ్యమ్మ జంగమ్మ వెంకటమ్మ అలంపల్లి బజార్ తదితరులు పాల్గొన్నారు




# గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**హుజూర్ నగర్, ఆగస్టు 3, మనం న్యూస్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు గురువారంకు 29వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు దీక్షలలో పాల్గొని శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.



# క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

**హుజూర్ నగర్, ఆగస్టు 3, మనం న్యూస్:** పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... ఈనెల 9,10న జరిగే కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతనం 9,10న జరిగే మహాధర్నాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ పేరుతో కార్మికుల చట్టాలన్నింటిని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తుందని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధంగా చర్యలు చేపడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజాకార్మిక వ్యతిరేఖ వి ,దా నా ల న్ ు అలంభిస్తున్నారని, డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సహయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జెట్టి ప్రసాథ్, మండల ఏఐటీయూసీ అధ్యక్షులు ఇంగిరాల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు యల్లావుల రమేష్, నాయకులు వెంకన్న, లక్ష్మయ్య, సత్యానందం, పాపారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్, ఆగస్టు3, మన న్యూస్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం పట్టణంలో దీక్షీత్‌నగర్ 13వ కేంద్రంలో తల్లిపాల వలన పిల్లలకు ఉపయోగా, విటమిన్స్ గురించి గర్భిణిలకు, తల్లులుకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో లలిత, రమణ, సరస్వతి, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించేదిలేదు: వట్టె జానయ్య





**సూర్యాపేట టౌన్ 03 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎప్పటికి విస్మరించదని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను మాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......మాట ఇచ్చిన ప్రకారం సిఎంకేసిఆర్ రుణమాఫీ చేపట్టారని, కరోనా ఉపద్రవల వలన కొంత జాప్యం జరిగిందని పేర్కొన్నారు. రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమా, సాగునీరు చిత్తశుద్ధితో నిరాటకంగా కొనసాగిస్తునే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వాసు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, ఆవుల అంజయ్య, ఉదయ్, రాజు, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడిగుడెం: ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో రైతాంగం ఎంతో సంతోషంగా ఉందని ఎంపిపి యాతకుల జ్యోతి అన్నారు గురువారం మండల కేంద్రంలో సిఎం కేసిఆర్ ఏకకాలంలో రైతు రుణమాపీ ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, చంద్రయ్య, ఆంజనేయులు, వెంకటనర్సయ్య, మౌలాన, వెంకన్న, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, ఉపేందర్, వెంకన్న, గౌస్, లింగయ్య, ఉదయ్, నాగేశ్వర్రావు, ప్రసాద్, బడేసాబ్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి:** రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన సిఎం కేసిఆర్ చిత్రపటానికి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, రైతులు గురువారం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మల్లయ్య, రవీందర్, షకీల్, లింగన్న, దయా యాదవ్, నాని తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం సిఎం కేసిఆర్ చేసిన రైతు రుణమాఫీ ప్రకటనకు హర్షం వ్యక్తం చేస్తు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు పొదిల్ల నాగార్జున, నాయకులు వెన్నె సీతారాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జానకిరాం, మామిడి శోభన్, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**పాలకీడు, ఆగస్టు3, మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల పాలకీడు సహకార సంఘంలో చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాన్‌రెడ్డి, తీగల వెంకట్‌రెడ్డి, నర్సింహా, అచ్చయ్య, అచ్చమ్మ, రైతులు పాల్గొన్నారు.

# రైతు భాంధవుడు కేసిఆర్



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 3(మనం న్యూస్ ):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునితా మహేందర్ రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చే క్రమంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్ చౌరస్తా వద్ద సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. నిరంతరం రైతుల క్షేమాన్ని కోరుతూ ముందుకు సాగుతున్న కెసిఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొల్పుల అమరేందర్ మాట్లాడుతూ రైతు పక్షపాతి అయిన మన సీఎం కెసిఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీకి మనందరం వెన్నుదన్నుగా ఉండాలని, స్వయంగా రైతు అయిన కెసిఆర్ సారథ్యంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ కోరే బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, గడ్డం దశరథ గౌడ్, కొంగరి ఎల్లయ్య, సర్పంచులు, భాషబోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేష్ గౌడ్, నాయిని నర్సింహా రెడ్డి, కోలా సత్తయ్య , శ్రీనివాస్ రెడ్డి, ఆకుల ముత్యాం మరియు మండల నాయకులు, కాంబోజు భాను ప్రకాష్, బూడిద శేఖర్, ఎలగందుల విజయ్ కుమార్, గంధమల్ల శివ శంకర్, కాలే మల్లేష్, పుట్ట నర్సిరెడ్డి, తొండ పురుషోత్తం రెడ్డి, పల్సం నర్సయ్య, కావటి ఉప్పలయ్య, దంతూరి వెంకటేష్, అజిముద్దీన్, మేడి శ్రీనివాస్, మల్లెల పర్వతాలు, బబ్బురి రమేష్ గౌడ్, నాతి మల్లిఖార్జున్, యాస అంజి రెడ్డి, సుదగాని లింగయ్య, సామ నరేందర్ రెడ్డి, ఎరకల బాల నర్సయ్య, మేడి వెంకటేష్, యాదమల్లు సుంచు నాగరాజు , గంధమల్ల గణేష్, పాల్గొన్నారు.

## సీతం తండాలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**నల్గొండ– ఆగస్టు 3 (మనం న్యూస్):** మండలంలోని శీతల తండ పాఠశాలలో గురువారం పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే నులి పురుగు ల నివారణ లక్ష్యంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరిగింది. ఈ మాత్రలను1-19 సంవత్సరాల వయస్సు గల వారికి అంగన్వాడి కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేయడం జరుగుతుంది. లేని పిల్లలను గుర్తించి ఈనెల 10న ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారు. ఆరుబయట చెప్పులు లేకుండా తిరగడం, చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం ,బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనలు చేయడం, అపరిశుభ్ర వాతావరణంలో పిల్లల పేగుల్లోకి నులి పురుగులు చోచు కోని పోయి వృద్ధి చెందుతాయి .ఆ నులిపురుగుల కారణంగా రక్తహీనత ,పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, శారీరక బలహీనత, బరువు తగ్గడం, విరేచనాలు తదితర లక్షణాలు పిల్లల్లో తీవ్ర అనారోగ్యానికి గురవుతారు .కావున పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే సరిత, పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్ ,కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

# కేసిఆర్ హఠావో– తెలంగాణ బచావో నినాదంతో ఇంటింటి ప్రచారం

### –కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్



**నకిరేకల్, ఆగస్టు 03,(మనం న్యూస్):** ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార భాగంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు,రైతులకు 2 లక్షల రుణ మాఫీ,ఆడ బిడ్డలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సహాయం,అర్హులైన వారందరికీ రూ. 4000 ప్రతి నెల చేయూత పింఛన్, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ మరియు మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం హామీల కరపత్రాలు కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటికీ తిరుగుతూ,పంపిణీ చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నలగాటి ప్రసన్న రాజ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బొంబాయి శ్రీను,కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మరియు యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు వంటేపాక కిరణ్,వంగూరి రాంప్రసాద్,ఏర్పుల రవి,ఇరుగు రవి,గడ్డపాటి నగేశ్,నల్లగొండ రాములు, యాతాకుల రవి,వాసు, శ్రీకాంత్,మరియు నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వంటేపాక యాదగిరి,నియోజకవర్గ మహిళ నాయకురాలు సంద్ర నాగమ్మ ఎర్పుల సునీత, వంటేపాక హేమలత,కృష్ణవేణి, స్వప్న,సంతోష,తులసి,వినోద, సైదమ్మ,మేడి సక్కుబాయి,వడ్డెర సంగం మహిళ నాయకురాలు సంపంగి ఎల్లమ్మ,అండాలు, వరికుప్పల పద్మ,సునీత, గోగుల కలమ్మ ,కుంచం లక్ష్మి, ఓర్సు ఎల్లమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫి ప్రకటన పై హర్షం



**నకిరేకల్, ఆగస్టు 03,(మనం న్యూస్):** రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేస్తామన్న బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ నియోజక వర్గ కేంద్రంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్,జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,కౌన్సిలర్లు,ఎంటిసిలు,సర్పంచులు,నాయకులు,రైతులు ,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుని రాజుని చేస్తున్న కేసీఆర్ సర్కార్

### –సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3, (మనం న్యూస్ ):** రైతుని రాజుని చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కేసీఆర్ సర్కార్ అని మండల ఎంపీపీ బాలాజీ నాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మచినరామయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రం స్థానిక బస్టాండ్ ఆవరణం నందు ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రకటించిన క్రాఫ్ లోన్స్ లక్ష రూపాయలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారు, మండలం ప్రజాప్రతినిధులు,నాయకులు, రైతులు కెసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలాజీ నాయక్, కూరాకుల మంగమ్మ మాట్లాతూ సీఎం కెసిఆర్ రైతులకు పంట రుణాలను మాఫీ చేసిరైతుల పక్షపాతి ఐనరాని అన్నారు.రైత ుబంధుతో అండ,రైతుబీమాతో భరోసా..రుణమాఫీతో రైతులకు సహకారం అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సేవ్య,వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి గోపినాథ్, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చినరామయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, అఋ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు కొత్త మర్రె డ్డి,కుర్ర ఫకీరా, రామావత్ బాలు నాయక్, నాగేంద్ర రామారావు, రైతులు, ఆఖి పార్టీ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది ఇంటింటి గృహసందర్శనలు



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3, (మనం న్యూస్ ):** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం అడవిదేవులపల్లి మండలం కేంద్రంలో గల అంగన్వాడీ టీచర్ లు బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరొంచినారు.తల్లి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంవంతంగా పెరగడంతోపాటు తల్లి కూడా అనేక రుగ్మతలకు గురికాకుండా కాపాడుకోవచ్చు అని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో నారాయణమ్మ,శోభ, రమాదేవి, మనమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మునుగోడు ఆగష్టు 03 (మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ సంక్షేమ పథకాలు రుణమాఫీ గాను 19,000 కోట్లు రైతులకు కేటాయిస్తూ రుణమాఫీ చేసినందుకు బి ఆర్ ఎస్ నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఈదా నిర్మల శరత్ బాబు ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు వార్డ్ మెంబర్లు రెడ్డిమల్ల రామ్ శంకర్ ఉడుత శ్రీశైలం కొమ్ము మల్లేష్ రావిరాల కుమారస్వామి యంపల్ల శంకర్ సిరిగమల్ల కిషోర్ ,జంగిలి నాగరాజు జాజుల అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ధాన్యాభిషేకం



**మోత్కూర్ , ఆగష్టు 3(మనం న్యూస్) :** మోత్కూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి నవదాన్యాలతోదాన్యాభిషేకం చేశారు ఈ సందర్భంగాసింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూఇది రైతు ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం మాటిస్తే తప్పని ప్రజల మనిషి మన కెసిఆర్ ని అన్నారు.రైతు సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందనిదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.మోత్కూరు రైతు సేవ సహకార సంఘంలో 1099 మంది సభ్యులు మూడు కోట్ల 22 లక్షల 18 వేల 3 రూపాయలు పంట రుణముల అసలు మాఫీ వస్తుందని రైతులు విధిగా వడ్డీ చెల్లించి తమ అప్పులను రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ 45 రోజుల్లో 19 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆదేశించారు.తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్ గారు నిర్ణయించడం అత్యంత సంతోషకరమైన విషయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 29.61 లక్షల రైతుల కుటుంబాలకు 19 వేల కోట్ల రుణాలు మాఫీ నేలన్నర లోగా పూర్తి చేయాలని చెప్పడం గర్వించదగ్గ విషయమని అన్నారు..సమైక్య రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయాన్ని తెలంగాణ రాష్ట్ర సిద్ధించాక వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపిన విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.ఆరు నూరైనా రైతన్న సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించేది కేవలం ఒక బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఆదరిస్తారని అన్నారురైతులందరూ సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నాయకత్వానికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి,పురుగుల మల్లయ్య సామ పద్మా రెడ్డి,జిట్ట లక్ష్మయ్య,ఎంపీపీ రచ్చ కల్పనా లక్ష్మీనరసింహారెడ్డి,మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మెఘారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి,రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు,వైస్ ఎంపీపీ భుషిపాక లక్ష్మీ మారయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లేపల్లి వెంకటయ్య,కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆల్బెండొజెల్ మాత్రలను మింగాలి.. ఎంపీపీ సునీత



**వేములపల్లి ఆగస్టు 3( మనం న్యూస్):** నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరు తప్పక ఆల్బెండొజెల్ మాత్రలను మింగాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు ఆల్బెండొజెల్ మాత్రలను మింగించి మాట్లాడారు.1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ విధిగా ఆల్బెండో జెల్ మాత్రలను అందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిర్ర మల్లయ్య యాదవ్, వైస్ ఎంపీపీ గోవర్ధని,వైద్యాధికారి సుచరిత, సి హెచ్ ఓ స్వామి, సూపర్వైజర్ అబ్దుల్లా, శైలజ, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ నూతన తహసీల్దారుగా డి రాంప్రసాద్



**మోత్కూరు, ఆగష్టు 3(మనం న్యూస్) :** మోత్కూర్ నూతన తహసీల్దార్ గా డి రాంప్రసాద్ గురువారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. అయన తుంగతుర్తి నుంచి బదిలీ పై మోత్కూర్ వచ్చారు .

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**మోత్కూర్ , ఆగష్టు 3(మనం న్యూస్) :** కాంగ్రెస్ రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్ ను ప్రతి ఇంటికి తెలియచేయాలని చేపట్టిన యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోత్కూర్ ఇంటింటికి యూత్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆలిండియా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మమత నాగిరెడ్డి అద్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా మమత నాగిరెడ్డి మాట్లాడుతూ వరంగల్లో,సర్రురు నగర్ లో రాహుల గాంధీ.ప్రియాంక గాంధీచే రైతు,యూత్ డిక్లరేషన్ లో రైతుల కోసం భీమా,కౌల్ రైతులకు 15 వేల రూాయలతో సహాయం,పొడు భూముల పట్టాలు, ధరణి రద్దు,యూత్ కు పది లక్షల వడ్డీ లేని రుణాలు,నిరుద్యోగ భృతి నాల్గు వేలు,పించలు నాల్గు వేలు,ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, పాలోజు శేఖర చారి,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్,తోంట నరేందర్,శ్రీను,నర్సింహా, మహేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు₹.

# చరిత్రలో నిలిచిపోయే మహా నాయకుడు సీఎం కేసీఆర్.

## :ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,ఆగష్టు 03 మనం న్యూస్:** చరిత్రలో నిలిచిపోయే మహా నాయకుడు సీఎం కేసీఆర్ అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ రైతుల పాలిటి దేవుడన్నారు గురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు.తెలంగాణ రైతాంగం సీఎం కేసీఆర్ కు రుణపడి ఉందన్నారు.సాహసోపేతమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలో చరిత్ర సృష్టించే నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.కేవలం తెలంగాణ రైతాంగమే కాదు దేశవ్యాప్తంగా రైతాంగం కేసీఆర్ వైపు చూస్తుందన్నారు.దేశంలోని ఏ ముఖ్యమంత్రి రైతులకు సంక్షేమానికి తీసుకొని నిర్ణయాలను సీఎం కేసీఆర్ తీసుకొని రైతులకు అండగా నిలుస్తున్నారు రైతులంతా సీఎం కేసీఆర్ బాటలో నడుస్తున్నారని ఇన్ని రోజులు రాజకీయంగా విమర్శించిన ప్రతిపక్షాలకు నోరు మెదపకుండా చేశారని అన్నారు.ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.రైతు రుణమాఫీ సంబరాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**చింతపల్లి ఆగస్టు 3 ( మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడ కొండ్ల గ్రావుంచాయుతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్ )లో నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై టిఆర్ఎస్ పార్టీ, రవీంద్రకుమార్ సైన్యం ఆధ్వర్యంలో రైతులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని స్నేహితుల పంచుకొని పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాదేపల్లి పుల్ రాజ్ గౌడ్ , మాస భాస్కర్ , ఆకుతోట నరసింహ , కాశ గోని యాదయ్య, మల్లోజు జగన్, కట్కూరి నారాయణ గౌడ్ , మెకం రాజు లక్ష్మణ్ హరిప్రసాద్ ఏం గోపి జిట్ట జగన్ బొడ్డు మధు ఓంకార్ రత్నాల వేణు మైనార్టీ నాయకులు ఎండి ఇలియాస్ అజీమ్ ఇబ్రహీం దస్తగిరి పాషా మున్వర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇన్చార్జ్ తహసిల్దార్ కు వినతి




**వలిగొండ, ఆగస్టు 3(మనం న్యూస్):** స్థానిక సమస్యల్ని వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఇన్చార్జి తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే స్థానిక సమస్యలు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుంటే మరోవైపు ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల అనేక గ్రామాల్లో రోడ్లు ధ్వంసమై ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ధ్వంసమైన రోడ్ల కు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని 29 సర్వే నెంబర్లు గతంలో ప్లాట్లు పంపిణీ చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తూ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంగం భీమలింగం మూసినది పై ఎత్తును పెంచుతూ నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అనేక గ్రామాల్లోకి వెళ్లే రోడ్ల వెంట కల్వర్టులు వరదలు వచ్చినప్పుడు ప్రజల్ని ప్రయాణం చేయకుండా అడ్డుకుంటున్నాయని వెంటనే నూతన కల్వర్టుల నిర్మాణం ఎత్తును పెంచుతూ చేపట్టాలని లోతుకుంట మోడల్ స్కూలుకు వెళ్లే మెటల్ ను బిటి రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్కూరి రామచందర్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, కల్కురి ముత్యాలు, రాధారపు మల్లేశం, కవిడే కృష్ణ, వేముల నాగరాజు, వట్టిపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వంటవార్పు



**మోత్కూర్ , ఆగష్టు 3(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 29వ రోజు సమ్మెలో భాగంగా మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమంనిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో మరిపెల్లి బంగారి మరి పెల్లి కృష్ణ వేముల సుదర్శన్ సూరారం భిక్షమయ్య పొట్టిపాక సైదులు సుఖ పరశురాములు కొంపెల్లి అంజయ్య కొంపెల్లి సోమయ్య వడ్డేపల్లి యాదయ్య జిట్ట శివ రాజ్ ఎల్లమ్మ సింగారం బుగ్గమ్మ సిరిపురం యాదయ్య రాసకొండ స్వామి పోషబోయిన యాదయ్య నల్ల ధనుంజయ్ జిట్ట మల్లయ్య ప్రశాంత్ పాల్గొన్నారు

# కలవర పెడుతున్న కండ్లకలక..

**–కండ్ల కలకలు వస్తే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**– జాగ్రత్తలు పాటిస్తే కండ్లకలక నుండి ఉపశయం పొందవచ్చు**
**–వైద్యుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలి**



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3, (మనం న్యూస్ ) :** వర్షాకాలం వచ్చిందంటే చాలు ..... మేమున్నామంటూ ఫ్లూ, దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు వచ్చేస్తూ ఉంటాయి. అలాంటి సీజనల్ వ్యాధుల్లో ఒకటి కండ్ల కలక..ఈ వ్యాధి సోకినవారు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు భయందోళనలకు గురి అవుతున్నారు. అలాంటి భయందోళనలు పడొద్దని జాగ్రత్తలు పాటిస్తే ఉపశయం పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.కండ్ల కలక.. అంటే దీనినే పింక్ ఐ అని కూడా అంటారు. వర్షాకాలంలో ముఖ్యంగా కండ్ల కలక ఇబ్బంది పెడుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలోనే ప్రబలుతుంది. వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండే కారణంగా, ఈ బ్యాక్టీరియా కళ్ళను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా కళ్ళు కండ్ల కలక బారిన పడతాయి. కండ్లకలక వస్తే కళ్ళు ఎర్రబారి కళ్ళలో నుంచి నీళ్లు కారుతాయి. కంటి రెప్పలు బాగా వాసి పోతాయి. అంతేకాదు రాత్రి పడుకుని తెల్లవారి నిద్ర లేచేసరికి కళ్ళు అతుక్కు పోతాయి. కళ్ళు ఎర్రబారడం, కళ్ళు దురదగా ఉండటం, కళ్ళ రెప్పల్లో వాపు, కళ్ళ నుండి నీరు కారటం, కళ్ళనుండి ఫ్లూయిడ్ డిశ్చార్జ్ కావడం కండ్లకలక లక్షణాలు కనిపిస్తాయి
ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్త పడటం అవసరం. ఎందుకంటే ఇది ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందుతుంది. కండ్లకలక చిన్నపాటి ఇన్ఫెక్షన్ అనిపిస్తుంది కానీ, ఇది రోజువారీ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఏ పని చేసుకోనివ్వకుండా ఇబ్బంది పెడుతుంది.
గాలి ద్వారా సోకే ఈ బ్యాక్టీరియా వర్షాకాలంలో వాతావరణం లో మురికి, కాలుష్య కారకాలు పెరిగిపోవడం వల్ల వస్తుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ప్రజలు కండ్ల కలక తో బాధపడుతున్నారు. కండ్లకలక సమస్యకు మందులు వాడకపోయినా కొందరికి తగ్గిపోతుంది. అయితే ఇది ఇతరులకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్న కారణంగా కండ్లకలక విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా దీని నుండి ఉపశమనం లభిస్తుంది.కండ్లకలక వచ్చినవారు కంటిని తరచూ మంచినీళ్లతో కడుక్కోవాలి. దీనివల్ల త్వరగా తగ్గడానికి అవకాశం ఉంటుంది .కండ్లకలక వచ్చిన వారు మిగతా వారికి దూరంగా ఉండాలి. వాళ్లు వాడిన వస్తువులను ఇతరులు వాడకూడదు. కండ్లకలక వచ్చిన వారు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి. మురికి చేతులతో కళ్ళను తాకకూడదు . సబ్బు నీటితో తరచూ చేతులు కడుక్కోవాలి. కండ్లకలక కారణంగా కళ్లు దురదగా అనిపిస్తే పదే పదే రుద్దకూడదు. కళ్ళు తుడుచుకోవడానికి శుభ్రమైన కాటన్ క్లాత్ కానీ టిష్యూ పేపర్ ని కానీ వాడాలి. కండ్లకలక వచ్చిన సమయంలో వ్యక్తిగత వస్తువులను ఇతరులకు ఇవ్వకూడదు. మెడికల్ షాప్ లో దొరికే ఆర్టిఫిషియల్ టియర్స్ ని వాడటం వల్ల ఫలితం ఉంటుంది. అయితే ఆ ప్యాక్ మీద ఉన్న సూచనలు తప్పకుండా పాటించాలి. ఇలా సాధారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కండ్ల కలక నుండి రిలీఫ్ పొందొచ్చు

**కండ్ల కలక సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

డాక్టర్ సూచించిన విధంగా కంటి చుక్కలు లేదా లూబ్రికెంట్లను ఉపయోగించండి. ఓవర్–ది–కౌంటర్ ఉత్పత్తులను ఉపయోగించడం అస్సలు మంచిది కాదు. మీ కళ్లను చేతులతో తాకకండి. చేతులలోని బ్యాక్టీరియా ఈ సమస్యను మరింత పెంచే అవకాశముంది. మీ కళ్లను నీళ్లు చిమ్మరిస్తూ.. శుభ్రం చేసుకోండి. ఎక్కువ నీరు తాగితూ.. హైడ్రేటెడ్‌గా ఉండండి. కండ్లకలక సులువుగా ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తుంది. కాబట్టి.. కండ్లకలక ఉన్నవారు ఒంటరిగా జాగ్రత్తలు తీసుకోవచ్చు. కాంటాక్ట్ లెన్సులు వాడటం మానేయాలి. బయటకు వెళ్లాల్సి వస్తే.. కళ్లకు షేడ్స్ పెట్టుకుని వెళ్లండి. కండ్లకలక సాధారణంగా రెండు రోజుల్లో తగ్గిపోతుంది కాబట్టి కంగారు పడకండి. తగ్గకుంటే.. వైద్యుని సూచనలు కచ్చితంగా పాటించండి. కంటిని తరచుగా నీటితో కడుక్కోవాలి. దీంతో తొందరగా తగ్గిపోతుంది. కండ్ల కలక వచ్చిన వ్యక్తులకు దూరంగా ఉండాలి. వాళ్ల వాడిన వస్తువులు వాడొద్దు.

**స్వీయ వైద్యం వద్దు**

కండ్ల కలక సమస్య తలెత్తితే.. స్వీయ వైద్యం చేసుకోవడం కంటి ఆరోగ్యానికి ఎంతమాత్రం మంచిదికాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైరస్ ఎక్కువగా సోకడం వల్ల కండ్ల కలక ఉన్న రోగుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. కండ్ల కలక రోగులను సాధారణంగా వారం రోజుల పాటు ఇబ్బంది పెడుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. ఇతరులకు వ్యాప్తి చెందితే అది మూడు వారాలపాటు వేధిస్తుంది. కంటిలోపల ఉండే తెల్లని పొర నుంచి కంటి గుడ్డుకు వ్యాప్తిస్తే చూపు మందగించే ప్రమాదం ఉంది. ఒక్కోసారి కార్నియాకు రంధ్రాలు కూడా పడతాయి. అలాంటి పరిస్థితుల్లో కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంది. కండ్లకలక లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని కంటి వైద్యుడి (ఆప్తమాలజిస్ట్)ని సంప్రదించాలి. ఐ డ్రాప్స్ స్వీయ వైద్యం చేసుకోకూడదు. ఇలా చేస్తే కళ్లపై దీర్ఘకాలిక దుష్ప్రభావాలు చూపుతాయి.

**నిర్లక్ష్యం చేయొద్దు**

సాధారణ కండ్ల కలక వస్తే వారం పాటు ఇబ్బంది పెట్టిన తర్వాత తగ్గిపోతుంది. అదే వైరస్తో కండ్ల కలక వస్తే మూడు వారాల పాటు ఉండొచ్చు. నవజాత శిశువులు, నెలలోపున్న వారికి వస్తే మాత్రం ప్రమాదకరంగా మారుతుంది. తెల్లని పొర నుంచి కంటి గుడ్డు, కార్నియాకు విస్తరిస్తే చూపు మందగిస్తుంది. కార్నియాకు ఇన్ఫెక్షన్ సోకి అల్సర్ వచ్చే అవకాశమూ ఉంటుంది. రంధ్రాలు పడే ఛాన్స్ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితి ఏర్పడితే చూపు కూడా పోయే అవకాశం ఉంది.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్‌బెండజోల్ మాత్రలు



**హుజూర్‌నగర్,ఆగస్టు3,మనంన్యూస్:** జాతీయ నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగగిరి ఉన్నత పాఠశాల నందు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మండల వైద్యాధికారి డా. సన ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించడం వలన పిల్లల్లో నులిపురుగులు రాకుండా నియంత్రించవచ్చని పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్‌బెండజోల్ మాత్రలు ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్ నూర్జహాన్, హెచ్‌ఈవో ప్రభాకర్, విజయలక్ష్మీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## మహపడావ్ ధర్నాను విజయవంతం చేయాలి




**హుజూర్‌నగర్,ఆగస్టు3,మనంన్యూస్:** ఈనెల 9న సూర్యపేట కలెక్టరేట్ ముందు నిర్వహించ తలపెట్టిన మహపడావ్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని, కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలని ప్రతి కంపెనీలో 8గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ సెక్రటరీ గుంటిక కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, నాయకులు రాము, జానయ్య, ముస్తాఫా, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, ఎన్‌కే. యాకూబ్, సైదులు, ధన్‌మీయ్య, రాంమూర్తి, సైదా, రాము, మల్లయ్య, రవీందర్, పెద్ద వెంకటేశ్వర్లు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



**మఠంపల్లి,ఆగస్టు3,మనంన్యూస్:** మండల పరిధిలోని బెట్టేతండా గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేకుండా చేస్తామని సర్పంచ్ మోతీలాల్‌నాయక్ అన్నారు. గురువారం సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 5లక్షల రూపాయలు జెడ్పీటీసీ నిధుల నుండి మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దీపికా యుగంధర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హథీరాం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగేష్‌నాయక్, ఎయిర్‌పోర్టు ఉద్యోగి బండావత్ సోమ్లానాయక్, నాయకులు శివాజీ, బాలు, నాని, సీతరాములు, వినోద్, కిషన్, శ్రీను, రమణ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పద్మశాలీయుల వాటా దక్కించుకునే వరకు పోరాటం



**మోత్కూర్ , ఆగస్టు 3(మనం న్యూస్) :** పద్మశాలి మండల అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు పోచం బిక్షపతి అధ్యక్షతన కుల బాంధవుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని చెరువు కట్ట నుండి ఎస్ఎం ఫంక్షన్ హాల్ వరకు ఘనంగా బైక్ ర్యాలీ తీసి అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సమావేశంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రాజకీయ ఎన్నికలలో పద్మశాలీయుల వాటా దక్కించుకునే వరకు మన పోరాటం ఆగదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు మాట్లాడుతూ 18 నియోజకవర్గాలలో రాజకీయ చైతన్య యాత్ర కొనసాగుతుందని .ఈ యాత్ర సెప్టెంబర్ 3 వ రోజు సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఈ సభకు వేలాదిమంది పద్మశాలి కుల బాంధవులు హాజరుకావాలని కోరారు అనంతరం. పద్మశాలి శంఖారావం గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వనం దుష్యంతుల, తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షులు శ్రీమతి గుంటక రూప, జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేశ్వర్లు చేనేత కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు నల్ల యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్,వారాల రాకేష్ మసురం కృష్ణ, తాటి లక్ష్మణ్, రేగోటి యాదగిరి, గుర్రం అమ్మదాసు, రేగోటి సత్యనారాయణ ,పెండం రాజారాం దోర్న సుజాత, నామాల అరుణ, రేగోటి ఉషారాణి, జోగు ధనలక్ష్మి తదితరులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# మణిపూర్ హింసపై కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన

**భువనగిరి, ఆగస్టు 3 (మనం న్యూస్):** మణిపూర్ లో జరుగుతున్న హింస భారతదేశ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించే సంఘటన అని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. మణిపూర్ హింసపై కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ మజర్ పాషా (బబ్లూ) , జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ లో మానవత్వానికి మచ్చ తెచ్చే సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, మోడీ హోం మంత్రి అమిత్ షా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తుందని దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపిల రహస్య ఎజెండా అమలు జరుగుతుందని ప్రజాస్వామిక వాదులు మేధావులు పార్టీలకతీతంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం అని, కుల వివక్షకు మత వివక్షకు ఇక్కడ తావు లేదని భిన్నత్వంలో ఏకత్వం ఉన్న ఏకైక దేశం భారతదేశం అని ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా ఉందని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో భారత దేశ ప్రతిష్ట మసకబారుతుందని దుయ్యబట్టారు. మణిపూర్ సంఘటనపై ప్రధాని మోడీ మౌనం వీడకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ముచ్యాల మనోజ్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణరెడ్డి, దాసరి మధు, సిలివెరు శివ, గుండెల్లి రమేష్, ఏడ్ల శ్రీను, నాగయ్య, గణేష్, పుట్ట కృష్ణ, ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ బబ్బురి నర్సింహా గౌడ్, ఉడుత కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

## జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**కోదాడ, ఆగష్టు 03(మనం న్యూస్) :** నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి పరిశీలించారు.ఇందులో భాగంగా 1 నుండి 19 సంవత్సరముల వయస్సు కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ''ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలు వేయించండి''అనే నినాదంతో మాత్రలు వేసుకోవాలి అని అన్నారు.ఆగష్టు 03వ తారీఖున గైర్హాజరైన వారికి తిరిగి 10వ తారీఖున మాత్రలు వేస్తామని,ఈ టాబ్లెట్ మింగుటం వలన పిల్లల చిన్న ప్రేగులో ఉన్న నులిపురుగులు నట్టలు చనిపోతాయని కావున ప్రతి ఒక్కరూ మాత్రలు మింగడం అవసరం అని అన్నారు.కడుపులో నట్టలు కలిగి ఉన్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో ఎప్పుడూ అలసటగా ఉంటారని మరియు శారీరక పెరుగుదల,మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని అన్నారు.పిల్లలకు నులి పురుగులు రాకుండా సులభంగా నియంత్రించవచ్చని,పరిసరాల పరిశుభ్రత,బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా,ఎల్లప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించడం వలన,చేతులను ముఖ్యంగా భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత శుభ్రంగా కడుక్కొనుట వలన,పండ్లు మరియు కూరగాయలు శుభ్రమైన నీటితో కడుగుట వలన,ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే త్రాగుట మరియు ఆహారము ఆహార పదార్థములను కప్పి ఉంచుట వలన,గోర్లు శుభ్రంగాను చిన్నవిగాను ఉంచుకొనుటవలన,కాళ్లకు ఎల్లప్పుడూ చెప్పులు ధరించుట వలన నట్టల నివారణను నియంత్రించవచ్చని తెలిపారు.నులిపురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు,ఆరోగ్యశాఖ సిబ్బంది సురేంద్ర,జయమ్మ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ, ఆగస్టు 3 (మనం న్యూస్):** రైతాంగానికి అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ, రైతు రుణమాఫీ పూర్తికి నిర్ణయం తీసుకున్న సందర్భంగా గురువారం టేకులసోమారం గ్రామంలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా విచ్చేసిన రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మాట్లా డుతు ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో రూ.19,000 కోట్లు రైతులకు రుణమాఫీ చేస్తున్నారనిఈ కార్యక్రమం (ఆగస్టు 3) నుంచే పునఃప్రారంభం అయిం దని, రైతుబంధు తరహాలో విడతల వారీగా నెల పదిహేను రోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసారని తెలిపారు.

# రైతు బాంధవుడు కేసీఆర్

**గుండాల, ఆగష్టు 3(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి రైతు బాంధవుడు అని రైతుబంధు మండల కో ఆర్డినేటర్ గడ్డమీద పండరి అన్నారు గురువారం రోజున మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు రుణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులు వ్యవసాయం దండుగా అన్న ఆలోచనల నుండి వ్యవసాయాన్ని నేడు పండుగల మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు రైతులకు మిషన్ కాకతీయ రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ధాన్యం కొనుగోలు రుణవమాఫీ లాంటివి అందించి నేడు రైతులను దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగేలా ముఖ్యమంత్రి కెసిఆర్ చేశారని అన్నారు భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో రైతుల వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతులు గౌరవప్రదంగా ఉండేలా చూశారని అన్నారు రైతులకు రుణమాఫీ ప్రకటించిన కేసీఆర్ కు రైతులు ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు మొగల శ్రీనివాస్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ధార సైదులు ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జోగు శ్రీశైలం మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ గిరి కత్తుల శ్రీనివాస్ కుంచాల అంజిరెడ్డి పురుగుల యాదలక్ష్మి మల్లేష్ గోల్కొండ రాములు ఎస్.కె అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నులిపురుగుల నివారణా మాత్రలు



**త్రిపురారం, ఆగస్టు 4 (మనం న్యూస్):** త్రిపురారం మండలం కేంద్రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌తో కలిసి విద్యార్థులకు త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలో ఉన్న నులి పురుగులు తొలగించ టానికి మరియూ రక్త హీనత తగ్గించ దానికి ఈ మాత్రలు విద్యార్థులకు ఉపయోగ పడతాయి అనీ అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి 1 సం. నుండి 19 సం. వాళ్ళు ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ ఆల్బెండజల్ టాబ్లెట్ను ప్రభుత్వం ఆరు నెలకు ఒకసారి పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ టాబ్లెట్ ఈరోజు 3061 విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ లలిత కుమారి,ఆూక నీలావతి, కో ఆప్షన్ నెంబర్ హుస్సేన్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ప్రారంభం




**త్రిపురారం, ఆగస్టు 4 (మనం న్యూస్):** త్రిపురారం మండల కేంద్రంలో జంగిల్ శ్రీనివాస్ యాదవ్ ది ఫ్యామిలీ దాబా రెస్టారెంట్‌ను గ్రామ సర్పంచి అనుముల శ్రీ ని వా స రె డ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం బిఆర్ఎస్ నాయకులు అనుముల అనంతరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ



**మునుగోడు ఆగష్టు 03 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మండల వైద్య అధికారులతో కలిసి జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్క విద్యార్థి నులి పురుగుల నివారణకు మందులు వాడాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నిర్మల శరత్ బాబు పాఠశాల సిబ్బంది సంధ్య దనమ్మ మండల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## లోక్యతండాలో అన్నదానం



**త్రిపురారం, ఆగస్టు 4( మనం న్యూస్):** బూసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం లోక్య తండా గ్రామంలో తేజవత్ హరినాయక్ కాలం చెల్లించడం జరిగినది కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్థికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన ₹కాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ నాగార్జున సాగర్ నియోజకవర్గం కో - ఆర్డినేటర్ మండలి లింగయ్య,₹గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

**నూతన మోటార్ వాహన చట్టం-2019 ను రద్దు చేయాలి**
**కార్మికుల హక్కుల సాధనకై పోరాటం**
**ఆల్ ఇండియా కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య**

**యాదగిరిగుట్ట, ఆగస్టు 3 (మనం న్యూస్) :** రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు)జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం భవనంలో రెండు రోజులు జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ దేశ వ్యాపితంగా ఎనిమిది కోట్ల మంది రవాణా రంగంలో పనిచేస్తున్నారని నిత్యం ప్రమాదాలకు గురవుతూ చనిపోతున్నారని 2019 సంవత్సరంలో లక్ష 54 వేలమంది,గంటకు 17 మంది కార్మికులు రోడ్ ప్రమాదంలో చనిపోయారని తెలియజేశారు .కుటుంబాలు రోడ్డున పడుతున్నాయినీ ఆవేదన వ్యక్తంచేశారు.నూతన మోటార్ వాహన చట్టం -2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసేవిధంగా ఉందని కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించే వరకు కార్మికులు పెద్ద ఎత్తున పోరడాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని తెలిపారు.కార్మికుల హక్కుల కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్దం కావాలనీ




పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ , రాష్ట్ర కోశాధికారి సతీష్,రాష్ట్ర ఉాధ్యక్షులు అజయ్ బాబు, రుద్ర కుమార్, కోటయ్య,రాంబాబు, రాష్ట్ర కార్యదర్శులు పున్నం రవి,రవికుమార్, విజేందర్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు యండి పాషా,నాయకులు కుమాస్వామి,గోవర్ధన్,రాజమౌళి, నాగరాజు, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా మహాసభను విజయవంతం చేయండి

## -జిల్లా ఎంఎస్పి ఇంచార్జ్ సోమన్న మాదిగ

**మర్రిగూడ, ఆగస్టు 03,మనం న్యూస్:**మర్రిగూడ మండల కేంద్రంలో ఈ నెల 17 తేదీన జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా ఎంఎస్పి ఇంచార్జీ కందుకూరు సోమన్న గురువారం రోజు మర్రిగూడ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా మహాసభను విజయవంతం చేయడానికి ఇప్పటివరకు నియమించబడ్డ నియోజకవర్గ పర్యవేక్షకులు, ఇన్చార్జులు, మండల అధ్యక్షులు ,మండల ఇన్చార్జులు తక్షణమే గ్రామాలలో చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి గ్రామసభలు నూతన గ్రామ కమిటీల నిర్మాణం మండల కమిటీల నిర్మాణం చేపట్టి ప్రతి నియోజకవర్గం నుండి పూర్తిస్థాయి మండల కమిటీ అధ్యక్షులతో ఈనెల 17వ తేదీన మర్రిగూడలో జరిగే జిల్లా మహాసభకు ప్రజెంట్ చేయాలన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగల మీద పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అందరం బాధ్యతతో కలిసి పనిచేద్దమని, మాదిగల చిరకాల స్వప్నమైన ఏబిసిడి వర్గీకరణ సాధనలో పూర్తి సమయాన్ని



కేటాయించి జాతి విముక్తి కోసం జరుగుతున్న అంతిమ పోరాటంలో నిర్మాణపరమైన ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా సోమన్న పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ, కో ఇంచార్జ్ ఇరిగి శ్రీశైలం మాదిగ, మునుగోడు నియోజకవర్గం ఎంఎస్పీ పార్టీ ఇంచార్జ్ కొమిరి స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ, వడ్డే రంజిత్ మాదిగ, కోశాధికారి కురంపల్లి అశోక్ మాదిగ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కెసిఆర్: గింజుపల్లి రమేష్

**అనంతగిరి ఆగస్టు 03( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల పక్షపాతి అని అన్నారు. కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలియజేస్తూ మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహాయం దేశంలోని మరే రాష్ట్రంలో అందించలేదని తెలిపారు. రైతులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సభ్యులు ఈదుల కృష్ణయ్య, మండల పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు విశ్వేశ్వరావు,శ్రీనివాస్ గౌడ్,స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు,రైతులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**త్రిపురారం, ఆగస్టు 4 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష లోపు రుణమాఫీ ప్రకటించడంతో త్రిపురారం రైతు వేదిక వద్ద కేసీఆర్ చిత్రపటానికి ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్లచంద్రా రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, దళిత బంధు డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, సర్పంచులు సుశీల్ నాయక్, బాలు సైదులు, మార్కెట్ డైరెక్టర్లు దైద రవి, తిక్కనబోయిన నాగరాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖిజు దస్తగిరి, బిఆర్ఎస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,బొలిశెట్టి వెంకటేశ్వర్లు, నరసింహ, కొండల్, రేపూరి కోటయ్య, అవిరెండ్ల చిన్న సైదులు, కుమ్మరి విజయ్, పడిశల సైదులు, రవి, నాగయ్య, అంజి, గురువయ్య, శీలం వెంకటేశ్వర్లు, మొండి కత్తి వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జయశ్రీ

**త్రిపురారం, ఆగస్టు 4 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం నూతన తాసిల్దార్ గా వజ్రాల జయశ్రీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సైదులు, ఆర్ఐ ఝాన్సీ, జూనియర్ అసిస్టెంట్ నరసింహ ధరణి ఆపరేటర్ పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమం



**తిరుమలగిరి, ఆగస్టు03(మనం న్యూస్):** మండలంలోని తొండ ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ నెమ్మరగొమ్ముల స్నేహలత నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు కడుపులోని వేసుకొని నులి పురుగులను నివారించుకోవాలని చెప్పారు. ఈమాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత నివారణ పొందవచ్చని తెలిపారు. డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. మున్సిపాలిటి పరిధిలోని కస్తూర్బిగాంధీ పాఠశాల యందు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈసీజనల్ ద్వారా వచ్చే కండ్ల కలక గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్ర, స్వరూపకుమారి, పల్లె దవాఖాన డాక్టర్లు శిరీష, టీచర్లు మురళి, సుష్మిత, శ్రీలత, మాదవి, దనమ్మ, ఉపాధ్యాయులు ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# బిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేష్టమైనవి



**తుంగతుర్తి, ఆగస్టు03(మనం న్యూస్):** ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. గురువారం మండల పరిధిలోని బండరామారాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పుట్టిన ప్రతి పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలను తాగించాలన్నారు. దీని వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆకారపు పూలమ్మ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**నడిగూడెం, ఆగస్టు03(మనం న్యూస్):** 2023-24 సంవత్సరానికి నడిగూడెం మండలం పీఆర్టీయూ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు సంఘ సభ్యులందరూ సభ్యత్వం తీసుకోవాలని జిల్లా పిఆర్టీయూ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు పిఆర్టీయూ మండల అధ్యక్షులు గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వర్‌రావుల సమక్షంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కట్కూరి మధుసూధన్‌రెడ్డి, జిల్లా మజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎండీ ఖలీల్ అహ్మద్, పీఆర్టీయూ నాయకులు సామినేని శ్రీనివాసరావు, గడ్డం కృష్ణారెడ్డి, మండల నోడల్ అధికారి శరత్‌బాబు, బ్రహ్మానందం, శైలజ, నాగేశ్వర్రావు, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అంకులయ్య, శ్రీకళ, మీరాజుద్దీన్, రమేష్, నర్సింహారావు, వెంకన్న, శ్రీదేవి, కవిత, ఆహాల్య, దేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ అధ్యక్షుడిగా సాతులూరి హనుమంతరావు ఎన్నిక

**కోదాడ,ఆగష్టు 03(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులుగా సాతులూరి హనుమంతరావును నియమిస్తున్నట్టుగా జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆదేశాలు జారీ చేయడం జరిగింది సాతులూరి హనుమంతరావు గతంలో మేళ్లచెరువు ఇన్చార్జిగా కోదాడ రూలర్ఇన్చార్జిగా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆరు సంవత్సరాలు పట్టణ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కొరకు పనిచేసిన వ్యక్తి అతని నాయకత్వంలో కోదాడ పట్టణంలో గత మున్సిపాలిటీ ఎన్నికల్లో 23 వార్డులలో ఏ పార్టీలతో పొత్తుల్లేకుండా కౌన్సిలర్ నిలబెట్టి కోదాడ పట్టణంలో వార్డువార్డున పార్టీని బలోపేతం చేసిన విధానాన్ని వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో మరల టౌన్ అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డికి,జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డికి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ కి సీనియర్ నాయకులకు,టౌన్ కమిటీ వారికి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియపరిచినారు.



## మాడుగులపల్లి తహసిల్దార్ గా ఎస్.కె జమీరుద్దీన్



**మాడుగులపల్లి ఆగస్టు 3 ( మనం న్యూస్) :** మాడుగులపల్లి నూతన తహసీల్దారుగా ఎస్.కె జమీరుద్దీన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నూతనకల్ మండలం తహసీల్దార్ గా పనిచేసిన ఆయన బదిలీపై మాడుగుల పెల్లి మండలం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ లు స్వాగతం పలికారు.

## జాజిరెడ్డిగూడెం నూతన తహసిల్దార్గా జక్కర్తి శ్రీనివాసులు




**నాగారం, ఆగస్టు03(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల నూతన తహసిల్దార్గా జక్కర్తి శ్రీనివాసులు గురువారం నియమితులైరు. ఈయన భువనగిరి జిల్లా చిట్యాల నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ యాదగిరిరెడ్డి తుంగతుర్తికి బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోరకు కృషి చేస్తానని తెలిపారు.

## నాగారం నూతన తహసీల్దార్గా బ్రహ్మయ్య

**నాగారం, ఆగస్టు03(మనం న్యూస్):** నాగారం మండల నూతన తహసీల్దార్గా వి. బ్రహ్మయ్య గురువారం బాద్యతలు స్వీకరించారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తహసిల్దార్గా పనిచేస్తూ బదిలీపై నాగారం మండల తహసిల్దార్గా వచ్చారు. కాగా నాగారం ఇంఛార్జి తహసిల్దార్గా పనిచేస్తున్న హరిచంద్రప్రసాద్ బదిలీపై తుంగతుర్తికి వెళ్లారు. ఈసందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీ షామిన్బేగం, ఆర్ఐ లక్ష్మినర్సింహ్మారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి విడనాడాలి

**గుండాల, ఆగష్టు 3(మనం న్యూస్) :** గత 29 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట చేపట్టిన నేటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడడం లేదని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు సిఐటియు మండల నాయకులు పోతారా బోయిన సత్యనారాయణ అన్నారు గురువారం రోజున గ్రామపంచాయతీ కార్మికులు బోనాలు పోతరాజు వేషధారణలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం 19500 రూపాయలను అందించాలని అన్నారు ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే ఆ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్ ఈసీఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోపాల్ గ్రామపంచాయతీ కార్మికులుఇటుకల పరుశరాములు ఎండి ఖలీల్, శ్రీశైలం గిరిబాబు నరసయ్య ఎల్లయ్య రామకృష్ణ మల్లయ్య ఇందిరా యాదయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ యువజన మండలి సభ్యులకు క్రికెట్ కిట్ అందజేత

**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 3 (మనం న్యూస్)** :మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి సభ్యులకు పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మాధవిమల్లేష్ గౌడ్ గురువారం క్రికెట్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని, యువకులు క్రీడారంగంపై ఎక్కువ ఆసక్తి చూపాలని అన్నారు. క్రీడలలో రాణించే యువకులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ యువజన మండలి సభ్యులు తవిటి రాజు, ఆరే శ్రీకాంత్, గుండెగాని కిరణ్, యాస మహేందర్ రెడ్డి, నాతి మల్లికార్జున్, గట్టు విశాల్ , యాస మహేష్, నాతి వినయ్, లోడి ఉదయ్, ఎలిమినేటి మహేష్, ఎలిమినేటి రమేష్, మాద నరేష్, తవిటి నాగార్జున, యాస రాజు, దిగోజు భరత్, లక్ష్మణ్ పంజాల, వివేకానంద, ఎలిమినేటి అభినయ్, కందడి మధు, పాశం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణ చర్యలు చేపట్టాలి

**ఆత్మకూర్ (ఎం), ఆగస్టు 3 (మనం న్యూస్) :** మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించచడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పైన ప్రత్యేక శ్రద్ధతో పనులు చేయించాలని, గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ, ఎంపీఓ, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన టీజేయు జిల్లా కమిటీ



**భువనగిరి, ఆగస్టు 3 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలను చేపట్టిన టి. వినయ్ కృష్ణారెడ్డిని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, ప్రధాన కార్యదర్శి అరుణ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు షేక్ బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుకు రేపే ఆఖరి



**పెన్‌పహాడ్, ఆగస్టు03(మనం న్యూస్):** రైతు బీమా 2023 గాను నూతనంగా పట్టాదారు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్ (18-59) సంవత్సరాల లోపు ) నామిని ఆధార్ జీరాక్స్తో దరఖాస్తు ఫారంతో స్వయంగా మీరు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోగలరని తెలిపారు.

## పెద్దఅడిశర్లపల్లి నూతన తహశీల్దార్ గా ఏ ఆండాలు



**పెద్ద అడిశర్లపల్లి ఆగస్టు3:(మనంన్యూస్) :** పెద్ద అడిశర్లపల్లి నూతన తహసిల్దార్ గా ఏ ఆండాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఝుటంలాల్ బహుదూర్ యాదాద్రి భువనగిరి జిల్లా వెళ్లగా జనగాం నుండి ఇక్కడికి రావడం జరిగింది.

## ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి

### ఒకే కుటుంబంలో తండ్రి, తల్లి, కుమారుడు ముగ్గురు మృతి

### గ్రామంలో విషాదచాయలు



**నాగారం, ఆగస్టు03(మనం న్యూస్):** మండల కేంద్రంలో ఇంటిగోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెల్పిన వివరాల ప్రకారం........ మండల కేంద్రానికి చెందిన శీలం రాములు (90) శీలం రాములమ్మ(70), శీలం శ్రీను (38) బుధవారం రాత్రి నిద్రిస్తు సమయంలో ఇంటి మద్యలో ఉన్న మట్టిగోడ పూర్తిగా కూలి మీద పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కరెంట్ బిల్లు వసూలు కోసం వెల్లిన కరెంట్ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ శివశంకర్, ఎస్ఐ ముత్తయ్యలు స్థానికుల సహాయంతో మృతదేహాలు వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. తహసిల్దార్ బ్రహ్మయ్య పంచనామా నిర్వహించి ఇటీవల కురిసన వర్షాలకు మట్టిగోడలు నాని ఇళ్లు కూలి ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడు శ్రీనుకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉనానరు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, తండ్రి, కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.